# డాలస్ లో మహాత్మా గాంధీకి ఘన నివాళి అర్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు డాలస్, టెక్సా స్ లో నెలకొనిఉన్న అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మా గాంధీ మెమోరియల్ ను మే 6, 2017 న సందర్శించి జాతిపిత మహాత్మాగాంధీకి నివాళులు అర్పించారు. ఆలోచనాత్మకంగా, అత్యంత సుంద రంగా ఈ మహాత్మా గాంధీ మెమోరి యల్ ను నిర్మించడంలో మహాత్మా గాంధీ మెమోరియల్ చైర్మన్ డా.ప్రసాద్ తోటకూర చూపిన నాయకత్వ ప్రతిభను ముఖ్యమంత్రి అభినందించారు. ఇదే సందర్భములో ఇర్వింగ్ నగర మేయర్, సంభందిత అధికారులను ఒప్పించి ఒక మిలియన్ డాల్లర్ల తో ఐదు నెలల వ్యవధిలో నాలుగు సంవత్సరాలకు పైగా శ్రమించి ఇటువంటి మహోత్తర నిర్మాణాన్ని నెలకొల్పడానికి ఎంతో కష్టపడిన డాక్టర్ ప్రసాద్ తోటకూరను, ఎం.జి.ఎం.ఎన్.టి సభ్యులు రావు కల్వాల, ఎంవిఎల్ ప్రసాద్, పీయూష్ పటేల్, జాన్ హామండ్, షబ్నమ్ మోడ్గిల్, సల్మాన్ ఫర్షోరిజాక్ గధ్వాని, తైయబ్ కుండవాలా, కమల్ కౌశల్ ను ముఖ్యమంత్రి కొనియాడా రు. ఎంతో తీరికలేని సమయంలో కూడా వీలు చేసుకొని వచ్చి మహాత్మా గాంధీ మెమోరియల్ ను సంద ర్శించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి, ఆర్ధిక శాఖ మంత్రి యనుమల రామకృష్ణు డుకి, ప్రభుత్వ మీడియా సలహాదారు లు పరిటాల ప్రభాకర్ కు, ఏ.పి.ఎన్. ఆర్.టి సీఈఓ డాక్టర్ రవి వేమూరుకు మరియు ఇతర ప్రభుత్వ ప్రతినిధులు అందరికి ఎం.జి.ఎం.ఎన్.టి ఛైర్మన్ డాక్టర్ ప్రసాద్ తోటకూరప్రత్యేక కృతజ్ఞతలు తెలి యజేశారు. వివిధ దేశాల్లో ఉన్న ప్రవాస తెలుగు వారు నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణంలో ఎలా పాల్గొనవచ్చో, అలాగే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వివిధ ప్రవాస తెలుగు వారితో నిరం తరం ఎలాంటి సంబంధాలు కలిగి ఉండాలో సూచిస్తూ ముఖ్యమంత్రికి డాక్టర్ ప్రసాద్ తోటకూర సుదీర్ఘ వివరాలతో కూడిన ఒక లేఖను డాలస్ లో అందజేశారు.




ఆ లేఖ సారాంశము—

తేదీ: మే 6, 2017, డాలస్, టెక్సాస్, యూఎస్ఏ

గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి - నమస్కారములు!

నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం లో మీరు చూపిస్తున్న చొరవ, చేస్తున్న అవిరళ కృషి బహుదా ప్రశంసనీయము. ప్రపంచవ్యాప్తముగా ఉన్న తెలుగు వారందరు మీ నాయకత్వములో నిర్మాణమౌతున్న చరిత్రలో నిలిచిపోయే అమరావతి రాజధాని నగర ప్రాభవానికై ఎంతో ఆతృతతో ఎదురు చూస్తున్నారు. విశ్వవ్యాప్తముగా ఉన్న తెలుగువారందరినీ కులాలకు, ప్రాంతాలకు, మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఐక్య పరిచే

వి మన తెలుగు సంస్కృతి, భాష, సాహిత్యం, సంగీతం, నృత్యం, లలిత కళలు మొదలైనవి. ఎంతో ఘన చరిత్ర కలిగిన మన తెలుగు వైభవాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మీరు విదేశాల్లో ఉన్న తెలుగు వారందరికి సమంగా అందేటట్లు గా చేయవలసినది గా విజ్ఞప్తి. ఈ ప్రయత్నంలో భాగం గా మీరు ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాలలో సుప్రసిద్ధులైన కవులను, కళాకారులను, రచయితలను,చిత్రకారులను,నాట్యబృందాలను మన రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎంపిక చేసి విదేశాల్లో ఉన్న తెలుగు వారికి ముఖ్యంగా రెండో తరానికి మన తెలుగు జాతి చరిత్రను,గొప్పదనాన్ని తెలియజెప్పే ప్రయత్నము చేయమని మనవి చేసుకుంటున్నాము. ప్రపంచంలో అనేక దేశాల్లో స్థిరపడిన అగ్రశ్రేణి లో ఉన్న శాస్త్ర, సాంకేతిక, విద్య, వైద్య, వ్యాపార, వైజ్ఞానిక రంగాల ప్రముఖులు ఎందరో ప్రతి రోజూ మన మాతృదేశాన్ని ఏదో పని మీద సందర్శిస్తూనే ఉంటారు. అయితే వీరు ఎప్పుడు వచ్చింది, ఎప్పుడు వెళ్లిందీ ఎవరికీ తెలియకుండానే పోతుంది. వీరిలో చాలా మంది విద్యా, వైద్య, వ్యాపార సంస్థల్లో తమకున్న అపార అనుభవాల్ని ఇతరులతో పంచుకోవడానికి, ఉచిత సేవలు అందించడానికి చాలా ఆసక్తిని కనబరుస్తున్నారు. వీరి రాకపోకలను మన మాతృదేశంలో నమోదు చేసుకునే ఒక అవకాశం కల్పించి, వీరికి ఒక వేదిక కల్పించినట్లయితే మన మాతృదేశ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. వివిధ దేశాల్లో పుట్టి పెరుగుతున్న తెలుగు సంతతికి చెందిన పిల్లల్లో కొంతమందిని ప్రోత్సహించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున వారిని ఆహ్వానించి వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో కొంత కాలం పాటు పని చేసే ఏర్పాట్లు చేసినట్లైతే వారికి మన తెలుగు సంస్కృతి, ఆచార వ్యవహారాలు జీవన విధానం గురించి ఒక అవగాహన కల్పించడం ద్వారా వారు తమ తమ మూలాలు తెలుసుకునే వీలు కలుగుతుంది. అలాగే వివిధ కళలు, క్రీడల్లో రాణిస్తున్న ప్రవాస తెలుగు పిల్లలకు మన మాతృదేశపు కళా, క్రీడా రంగాల్లో అద్వితీయ విజయాలు సాధిస్తున్న వారిని పరిచయం చేయడం ద్వారా పరస్పర ప్రయోజనాలు కలుగుతాయి. అలాగే మన మాతృదేశంలో విద్యార్థినీ విద్యార్థులకు వివిధ రంగాల్లో పోటీలు నిర్వహించి విజేతలను విదేశాలకు పంపేటట్లుగా ప్రోత్సాహించినట్లయితే అనేక ప్రవాస తెలుగు కుటుంబాలు, వివిధ సంస్థలు కొంత కాలం పాటు వారికి ఆతిథ్యమిచ్చి పాశ్చాత్య సంస్కృతి పై ఒక అవగాహన కల్పించడానికి ముందుకు వస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రవాస భారతీయులతో అనుసంధానం కోసమై ఒక మంత్రిత్వ శాఖను కేటాయించినప్పటికీ అదే మంత్రికి ఈ శాఖతో పాటు పలు శాఖలు కేటాయించడం వల్ల దీనికి పూర్తి న్యాయం చేయలేకపోతున్నారు. వివిధ దేశాల్లో స్థిరపడ్డ ప్రవాస భారతీయులతో వివిధ కాలమానాలలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడానికి 24 గంటలూ పని చేసే అనేక సిబ్బంది కలిగిన ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉంటే తప్ప ఆశించిన ఫలితాలు సిద్ధించవు. కనుక దయచేసి, ఈ విషయం పై దృష్టి సారించి, విలువైన ప్రవాస భారతీయ మేధస్సును మన మాతృదేశపు సేవలో ఉపయోగ పడే విధంగా ప్రోత్సహించవలసినదిగా కోరుతున్నాము.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రతి ఏటా మన మాతృదేశంలో "ప్రవాస తెలుగు వార్షిక మహా సభలు" జరుపుకుంటూ వివిధ దేశాల్లో ఉన్న తెలుగు వారిని ఆహ్వానించి వారి మేధస్సును, అనుభవాలను మన మాతృదేశానికి ఎంతగానో ఉపయోగ పడేటట్లు చేయ మనవి.

సదా మాతృ భూమి సేవలో,
ధన్యవాదములు,

డాక్టర్. ప్రసాద్ తోటకూర
అధ్యక్షులు - ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్ షిప్ కౌన్సిల్ (ఐ.ఏ.ఎ.ఫ్. సి) - జాతీయ సంస్థ
డాలస్, టెక్సాస్, యూఎస్ఏ
**Email: prasadthotakura@gmail.com**